REGD. NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

శుక్రవారం 1-3-63

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ]  సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి  [ సంచిక 9


## మొరార్జీ విరాట్ రూపం!

ప్రజలపై 456 కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపుతున్న కేంద్ర బడ్జెటు సంక్షిప్తరూపం


**** 7-వ పేజీలో ****


# రాజర్షి రాజేంద్రప్రసాద్ అస్తమయం!

# గతరాత్రి పాట్నా ఆశ్రమంలో కన్నుమూత

## వారి గౌరవసూచకంగా ప్రభుత్వకార్యాల యాలమూత:ఏడురోజులు సంతాపం

## రాజలాంఛనాలతో నేడే అంత్యక్రియలు:రాష్ట్రపతి హాజరు



మనోవాక్కాయ కర్మలా గాంధీమార్గాన్ని అనుసరించిన నాయకుడు, స్వాతంత్ర్య యోధుడు, ఉత్తమ దేశభక్తుడు, గర్వించదగిన కాంగ్రెస్‌వాది, భారత రిపబ్లిక్ ప్రథమ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 28తేది రాత్రి పాట్నాలోని సదాకత్ ఆశ్రమంలో అస్తమించారనే కఠోరవార్తను తెలియజేయుటకు చింతిస్తున్నాము. తుదిఘడియలలో వారి చెంత వారి కుటుంబసభ్యులు వుండినారు. వారివయస్సు 78 సంవత్సరాలు. వారి సహధర్మచారిణి శ్రీమతి రాజబాన్సీదేవి ఇటీవలదివంగతులైన విషయం పాఠకులకుతెలిసినదే.

గాంధీజీ మరణానంతరం భారతజాతికి యింతటి విషాదం జరుగలేదు. శ్రీ రాజేంద్రప్రసాద్ హఠాత్తుగా నిమోనియావ్యాధిగ్రస్తులై 28రాత్రి 9-10గం.కు ప్రశాంతంగా కన్నుమూసారు. వారు నిన్న(28తేది)సాయంకాలం పాట్నా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం చేయవలసివుండెను. కాని అనారోగ్యంవల్ల వారుపోలేక, వారిబదులు వారి వుపన్యాసంమాత్రం చదువబడింది.

రాజేన్‌బాబు మృతదేహాన్ని తొట్టతొలుతగా దర్శించి అంజలి ఘటించినవారు హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, బీహారు గవర్నరు శ్రీ అనంతశయనంఅయ్యంగార్, ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝా ప్రభృతులు. వారి అంత్యక్రియలు ఈరోజు రాజలాంఛనాలతో జరుగుతవి. రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌గారుగూడా హాజరవుతారు.

దివంగతులైన మహానాయకుని ఆత్మశాంతికి ఈరోజు ప్రభుత్వ శెలవుదినంగా ప్రకటించబడింది. ఏడురోజులు సంతాపదినాలుగాగూడా పరిగణించబడగలవు. ఈ సమయంలో అధికార విందులు వినోదాలు వుండవు.


—కొరవ 6వ పేజీలో



## నేషనల్ కాఫీ వర్క్సు

*** ప్రైజు స్కీము ***

H. O: ట్రంకురోడ్డు - నెల్లూరు, (తిప్పరాజువారి సత్రంఎదురుగా)

బ్రాంచి : స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు.

హోటల్ యజమానులు, కాఫీపొడి వినియోగదార్లు ప్రత్యేకంగా ఏమీ చెల్లించనక్కరలేదుం కాకే గొప్పప్రైజులు పొందగలిగే మహత్తరఅవకాశం

**ప్రైజులు మొత్తం రూ. 7500/- లు ప్రైజులు 100**

**ప్రారంభం: 16-2-63 నుండి 12-6-63 వరకు**

| | | | | |
|---|---|---|---|---|
| మొదటి బహుమతి | 1 | ... | ... | రు. 1500/- |
| రెండవ బహుమతులు | 3, | బహుమతి 1-కి | రు. 500/-చొ. | రు. 1500/- |
| మూడవ బహుమతులు | 6, | ,, | రు. 250/-చొ. | రు. 1500/- |
| నాలుగవ బహుమతులు | 30, | ,, | రు. 50/-చొ. | రు. 1500/- |
| అయిదవ బహుమతులు | 60, | ,, | రు. 25/-చొ. | రు. 1500/- |

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రా. | రు. 3-25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 400 గ్రా. | రు. 3-00 |
| హోటల్ బ్లెండెడ్ | 400 గ్రా. | రు. 2-75 |

పై రకములు ట్రంకురోడ్డులోను (తిప్పరాజువారి సత్రం ఎదురుగా), స్టోన్‌హౌస్‌పేటలో వుండు మా షాపులయందును కొన్నవారికి ప్రతి 100 గ్రాములకు ఒకకూపన్ ఇవ్వబడును.

16-6-63 ఉదయం ఆదివారము 9 గంటల నుండి ట్రంకురోడ్డులోని మా షాపునందు పెద్దల సమక్షమున ప్రైజులు తీయబడును. వినియోగదారులుగా ఉండవచ్చును. ప్రైజు వచ్చినవారు కూపన్ చూపించి ప్రైజు పొందవలెను. ఈ ప్రైజుస్కీముకు సంబంధించిన యావత్తు విషయములలో అన్ని హక్కులు నేషనల్ కాఫీ వర్క్సువారే కలిగియున్నారు.

—నేషనల్ కాఫీవర్క్సు - నెల్లూరు.

